A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 50 శుక్రవారం 18 08-2023 ఆగస్టు పేజీలు 4. వెల :4 /

# బాధ్యతల నుంచి తప్పుకోలేదు

**- అటవీశాఖ సూచనల మేరకే కర్రలు - సోషల్ మీడియా విమర్శలపై భూమన**

తిరుమల,ఆగస్ట్17 :



అటవీశాఖ అధికారుల సూచన మేరకే కర్రలు ఇవ్వాలని నిర్ణయించామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డితెలిపారు. తిరుమల యాత్రికులకు నడకదారిలో భద్రతను కల్పిస్తూనే.. చిరుతలను బందించే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కర్రలు ఇచ్చి.. టిటిడి భాధ్యతను తప్పించుకుంటుదని సోషియల్ మీడియాలో ట్రోల్ చెయ్యడం సమంజసం కాదన్నారు. తిరుమలలో మరో చిరుత బోనులో చిక్కిన ప్రదేశాన్ని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బోనులో చిక్కిన మగ చిరుతకు దాదాపు ఐదేళ్ల వయస్సు ఉంటుందని.. వేకువజామున 1:30 గంటల ప్రాంతంలో చిరుత బోనులో చిక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా అలిపిరి నడక మార్గంలో యాత్రికులకు కర్రల పంపిణీపై సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్‌ను వారు ఖండించారు.ఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఎస్వీ జూ పార్కు నుంచి చిరుతలు తెచ్చి వదులుతున్నామంటున్నారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఈ తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నామన్నారు. చిరుత సంచారంపై నిఘా కోసం కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎలుగుబంట్ల సంచారంపై డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెట్టామని తెలిపారు.



# ఏడెక్స్ తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 17:

ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రఖ్యాత మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సులు కంపెనీ ఎడెక్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహనా ఒప్పందం.ఇందులో భాగంగా ఒప్పందంపై సంతకాలు చేసిన ఎడెక్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ, పద్మశ్రీ అవార్డు గ్రహీత అనంత్ అగర్వాల్, ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె శ్యామలరావు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జె శ్యామలరావు, ఎడెక్స్ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు.

# ఛత్తీస్ గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ సరికొత్త ప్రణాళిక..

త్వరలోనే ఛత్తీస్ గఢ్, రాజస్థాన్, తెలంగాణలతో సహా ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధమైన ప్రణాళికలను బీజేపీ సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఛత్తీస్ గఢ్ కు సరికొత్త స్ట్రాటజీని హైకమాండ్ సిద్ధం చేసింది. కాంగ్రెస్ బలహీనంగా ఉన్న స్థానాల్లో మరింత ఎక్కువ దృష్టి సారించాలని నిర్ణయించింది. దాదాపు రెండు గంటలకు పైగా సాగిన పార్టీ ఎలెక్షన్ కమిటీ మీటింగ్ లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో పాటు పార్టీకి చెందిన అగ్రనేతలు హాజరయ్యారు. సగానికి పైగా స్థానాలను కొత్త అభ్యర్థులకు కేటాయించాలని సమావేశంలో నిర్ణయించారు. కులం, స్థానిక సమస్యలు, నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. నిన్నటి ఎలెక్షన్ కమిటీ సమావేశంలో ఛత్తీస్ గఢ్ లోని 90 సీట్లలో 27 సీట్లపై చర్చించారు. ఈ సీట్లను ఏ, బీ, సీ, డీ అనే నాలుగు కేటగిరీలుగా విడదీశారు. 2018 ఛత్తీస్ గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచిన స్థానాలను ఏ కేటగిరీలో చేర్చారు. బీజేపీ గెలిచిన లేదా ఓడిన స్థానాలను బీ కేటగిరీలో, మిగిలిన స్థానాలను సీ, డీ కేటగిరీలో ఉంచారు. సీ, డీ కేటగిరీల్లోని స్థానాలు బీజేపీకి అత్యంత క్లిష్టమైనవి. రెండు సార్లు ఓడిపోయిన స్థానాలను సీ కేటగిరీలో, ఇప్పటి వరకు ఒక్కసారి కూడా గెలవలేని స్థానాలను డీ కేటగిరీలో చేర్చారు.




# ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి పచ్చజెండా

ఆంధ్రప్రదేశ్ లోని పొల్యూషన్ బోర్డు, వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి జగన్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు మొత్తం 59 పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) కి అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పోస్టుల వివరాలతో ఆర్థిక శాఖ జీవోలు ఎంఎస్–95, ఎంఎస్– 96 లను విడుదల చేసింది. ఈ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ద్వారా భర్తీ చేయాలని సూచించింది.పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన చట్టాల అమలు, నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను పర్యవేక్షించడానికి సిబ్బంది కొరత ఉండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అత్యవసర సర్వీసుల కేటగిరీలో.. విజయవాడలోని వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీలో ఖాళీల భర్తీకి అనుమతిచ్చినట్లు జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో.. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో అసిస్టెంట్ ఎన్విరాన్ మెంటల్ ఇంజినీర్ల పోస్టులు (21), గ్రేడ్ –2 ఎనలిస్టల పోస్టుల (18) ను భర్తీ చేయనున్నారు. వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్లు (19), అసిస్టెంట్ లైబ్రేరియన్ (1) పోస్టులను భర్తీ చేయడానికి ఏపీపీఎస్సీకి ప్రభుత్వం అనుమతినిచ్చింది.

### బంగాళాఖాతంలో అల్పపీడనం

# ఏర్పడే అవకాశాలు...

**-ఏపీకి భారీ వర్ష సూచన**




వాయవ్య బంగాఖాతంలో దక్షిణ భాగాన్ని ఆనుకుని ప్రస్తుతం ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, కొన్ని గంటల వ్యవధిలో ఇదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. తెలుగు రాష్ట్రాలపై దీని ప్రభాభవం ఉంటుందని తెలిపింది. ఏపీ, తెలంగాణల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ వివరించింది. ఏపీలో ఆగస్టు 17, 18 తేదీల్లో... తెలంగాణలో 18, 19 తేదీల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది.

# ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల ఖరారు?

## -ఇకపై ఏపీ నుండే తన రాజకీయ ప్రస్థానం మొదలు. --కర్ణాటక నుండి రాజ్యసభకు షర్మిల.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 17 : ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిలను ఖరారు చేసినట్లు తెలిసింది.

కాంగ్రెస్ అధిష్టానం సూచించినట్లే షర్మిల తన పార్టీని విలీనం చేయడంతో పాటు ఇకపై ఏపీ నుండే తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టేందుకు సిద్దమైనట్లు చెప్తున్నారు.

ఇప్పటికే ఈ మేరకు చర్చలు కూడా పూర్తి కాగా ఇప్పుడు షర్మిల గ్రీన్ సిగ్నల్ తో ఈ విలీనం కథ సుఖాంతం కాబోతున్నట్లు సమాచారం.వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు సిద్దమయ్యారా అంటే నిన్న మొన్నటి వరకూ ఏవేవో ఊహాగానాలు వినిపించాయి.

షర్మిల పార్టీ విలీనానికి సిద్ధమే కానీ ఆమె రాజకీయాలు తెలంగాణలోనే ఉండాలని పట్టుబడుతున్నారని, తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆమె రాకను వ్యతిరేకిస్తున్నారని,దీంతో కాంగ్రెస్ అధిష్టానం కూడా ఆమెను ఏపీకి వెళ్లాలని పట్టుబడుతున్నట్లు ప్రచారం జరిగింది. అయితే,ఇప్పుడు వైఎస్ఆర్టీపీ,కాంగ్రెస్ వర్గాల నుండి అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం షర్మిల షాకింగ్ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ వారం లేదా ఈ నెలాఖరున ఈ విలీనం కార్యక్రమం పూర్తి చేయనున్నట్లు లోటస్ పాండ్ వర్గాల సమాచారం.

నిజానికి ముందుగా ఆగస్టు 12న దీనికి ముహూర్తం పెట్టుకున్నా షర్మిల నిర్ణయం ఆలస్యం కావడంతో ఆ ముహూర్తానికి ఇది అమలు కాలేదు.అయితే,ఇప్పుడు ఈ స్థానంలో మరో ముహూర్తం కోసం చూస్తున్నారట. ఇప్పటికే కాంగ్రెస్‌లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విలీనానికి సంబంధించి అన్ని చర్చలు పూర్తి కాగా విలీనం వలన ఆమెకి చేకూరే ప్రయోజనాలపై కూడా చర్చలు పూర్తి అయ్యాయని తెలిసింది. షర్మిలను కర్ణాటక నుండి రాజ్యసభకు పంపడంతో పాటు ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ప్రకటించనున్నట్లు తెలుస్తుంది.

షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎంపికైన అనంతరం ఇద్దరు పాత కాంగ్రెస్ నేతలను మళ్ళీ పార్టీలోకి తీసుకొచ్చి షర్మిల మైలేజీ పెంచే ప్రణాళిక కూడా ఒకటి కాంగ్రెస్ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తుంది.తెలంగాణలో రాజన్న రాజ్యం రావాలనే ఉద్దేశంతో 2021 జులై 8న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని షర్మిల స్థాపించారు. తానే అధ్యక్షురాలిగా ఉన్న పార్టీని ఆరంభంలో పరుగులు పెట్టించారు. ఫండింగ్ ఎంత ఖర్చు చేశారు.ప్రణాళికలు ఎవరు రచించారన్నది తెలియదు కానీ వైఎస్ఆర్టీపీ ఆరంభంలో దూకుడుగానే ఉంటూ వచ్చింది. నాయకుల చేరికలు, పాదయాత్ర,ధర్నాలు, నిరసనలుప్రభుత్వంపై విమర్శలు,ఇలా ప్రారంభంలో అంతా బాగానే సాగింది.కానీ ఆ తర్వాతే తేడా కొట్టింది. ఎంత చేసినా ప్రజల్లోకి పార్టీ



వెళ్లలేకపోయింది.మరోవైపు కీలక నాయకులు ఒక్కొక్కరిగా పార్టీని వదిలేసి వెళ్లిపోయారు. ఇదే సమయంలో కర్ణాటక ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పుంజుకోవడంతో షర్మిల సుతారం వెనకబడి పోయారు. ఒకవైపు ఎంత చేసినా మైలేజీ రాకపోవడం, మరోవైపు ముంచుకొస్తున్న ఎన్నికల నేపథ్యంలో ఆమె కాస్త నిరాశలో ఉంటూ వచ్చారు. ఈ తరుణంలో ట్రబుల్ షూటర్ గా పేరున్న కర్ణాటక డీకే శివకుమార్ రంగంలోకి దిగి ఈ విలీనం ప్రతిపాదన తీసుకొచ్చారు. మొత్తానికి ఇప్పుడు ఈ ప్రక్రియను ఆయనే దగ్గరుండి పూర్తి చేయనున్నారు. కాగా షర్మిల పార్టీ విలీనం, ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ప్రకటిస్తే ఆమెకి మొదటి శత్రువు అన్న జగనే. ఏపీలో కాంగ్రెస్ స్థానాన్ని ఆక్రమించింది జగన్ వైఎస్ఆర్సీపీనే.టీడీపీ క్యాడర్ టీడీపీకి ఉండగా జనసేనకి ఉన్న కొద్దిపాటి సైన్యం అంతా యువతే కనిపిస్తున్నారు.

ఇక ఎటొచ్చీ వైసీపీలో కనిపిస్తున్న నేతలు, కార్యకర్తలు అందరూ పాత కాంగ్రెస్ నేతలే. కనుక షర్మిల ఇప్పుడు రాజకీయం అంటూ ఏపీలో మొదలు పెడితే మొదట టార్గెట్ చేయాల్సింది వైసీపీనే.

యుద్ధం చేయాల్సింది అన్న జగన్మోహన్ రెడ్డితోనే. నిన్న మొన్నటి వరకూ ఈ విషయంపై తర్జన భర్జన పడిన షర్మిల ఇప్పుడు భర్త అనిల్ కుమార్, తల్లి విజయమ్మ ప్రోత్సాహంతో అన్నపై పోరాటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది.

షర్మిల కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఏపీలో అడుగుపెట్టనున్న సంగతి కూడా వైసీపీ ముఖ్య నేతలందరికీ తెలుసనీ, ఇప్పుడు వైసీపీలో జరుగుతున్న అంతర్గత చర్చలలో షర్మిల రాగానే ప్రధానమైన అంశంగా ఉందని చెబుతున్నారు. ముల్లును ముల్లుతోనే తీయాలి. కత్తిని కత్తితోనే తీయాలి. వజ్రాన్ని వజ్రం తోనే తీయాలి. అనే సామెత ను బాగా పాటిస్తున్నారు

# ఘనంగా ఏపియుడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.


- సేవ్ జర్నలిజం డే పై సెమినార్ - జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ సభ్యులకు సన్మానం - జర్నలిస్టుల సమస్యలపై సీనియర్ జర్నలిస్ట్ ల అభిప్రాయాలు, సూచనలు, సలహాలు

- ముఖ్యఅతిథులుగా, ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మాజీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఖాదరబాదర నరసింగరావు, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా. రామకృష్ణారెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పీపీ మధుసూధన్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ తులసిరెడ్డి














ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 17:
ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణా డిగ్రీ కళాశాల శ్రీ వివేకానంద ఆడిటోరియంలో గురువారం ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాంసుందర్ లాల్, నంద్యాల జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షు ప్రధానకార్యదర్శులు చలంబాబు, లక్ష్మీనరసింహ, మణికంఠ, ఉస్మాన్ బాషల ఆధ్యర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ మంత్రి ఎస్ఎండీ ఫరూక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఖాదరాబాదర నరసింగరావు, రామకృష్ణా విద్యాసంస్థల చైర్మన్ డా. రామకృష్ణారెడ్డి, సీనియర్ అడ్వకేట్ తులసిరెడ్డి హాజరయ్యారు. సేవ్ జర్నలిజం అనే అంశంపై ప్రధానంగా సమావేశంలో ఏపీడబ్ల్యూజే సినియర్ జర్నలిస్టు జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, శశిశేఖర్ శర్మ, మాజీ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కందుకూరి శ్రీరామూర్తి, ప్రభాకర్ రెడ్డిలు జర్నలిస్టుల సమస్యలు, వాటి పరిస్థితులు, గతంలో జరిగిన సంఘటనల్లో పాత్రికేయులు ఎదుర్కొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి యూనియన్ యొక్క సహకారం, నేటి పరిస్థితుల్లో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, వాటిని ఎలా ఎదుర్కోవాలి, ప్రభుత్వాలు జర్నలిస్ధల రక్షణకు, సంక్షేమానికి చేయవలసిన ప్రత్యేక చట్టాలపై తెలియజేశారు. అనంతరం నంద్యాల జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులకు సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిలు ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలకు, సమాజానికి దిశానిర్దేశం చేసే వారు జర్నలిస్టులని తెలిపారు. జర్నలిస్టు లేకపోతే సమాజంలో ఎక్కడ ఏ సంఘటన జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంటుందన్నారు. ప్రజల సమస్యలను ఎత్తిచూపుతూ ప్రభుత్వానికి తెలియజేసి వాటిని పరిష్కరించే దిశగా నిరంతంరం శ్రమిస్తున్న పాత్రికేయ వృత్తి ఎంతో బాధ్యతతో కూడుకున్నదన్నారు. కరోనా సమయంలో మీడియాఎంతో కీలక పాత్ర వహించిందన్నారు. తమ ప్రాణాలను లెక్కచేయక కుటుంబాలకు దూరంగా సాహసోపేతంగా ప్రజల మధ్య ఉంటూ విధులు నిర్వహించారన్నారు. జర్నలిస్టులు వాస్తవ వార్తలను ఎవరికీ భయపడకుండా ధైర్యంగా వ్రాయాలని, వ్యక్తిగత కక్షతో వార్తలను వ్రాయవద్దని కోరారు. శిల్పా కుటుంబానికి ప్రత్యేక స్థానం, విజయాలు వరించాయంటే అది జర్నలిస్టుల ఘనత అన్నారు. వ్యక్తిగత అభిప్రాయాల ఆధారంగా వార్తలు వ్రాస్తున్నారని, అది సరికాదన్నారు. జర్నలిస్టు సమాజంలో ఉన్నత విలువలను కాపాడాలని తెలిపారు. ఉన్నత విలువలతో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని కోరారు. మాజీమంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ తాను అధికారంలో ఉన్న సందర్భంలో నంద్యాల ప్రాంతాన్ని జర్నలిస్టుల సూచనలు, సలహాలతో అభివృద్ధి చేశానని తెలిపారు. పట్టణంలో ఎన్టీఆర్ కాంప్లెక్స్, టౌన్ హాల్, నమ్మర్ స్టోరేజ్, పార్క్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. నాడు స్వచ్ఛమైన జర్నలిజం ఉండేదని, ప్రతి ఒక్కరు జర్నలిస్టుల అభివృద్ధిని కాంక్షించాలన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఖాదరబాద్ నరసింగరావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య పోరాటంలో పాత్రికేయులు ప్రాధాన పాత్రను పోషించారని గుర్తు చేశారు. కార్టూనిస్ట్ శంకర్ వేసిన కార్టూన్ కేంద్ర ప్రభుత్వాన్ని ఆలోచింపజేసిందన్నారు. జర్నలిస్టు సమాజానికి వెన్నెముకలాంటి వారన్నారు. ఏపీయూడబ్ల్యూజీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఖండే శ్యాంసుందర్ లాల్ మాట్లాడుతూ జర్నలిస్టులు లేకపోతే ప్రపంచంలో ఎక్కడ ఏమీ జరుగుతుందో తెలియదన్నారు. జర్నలిస్టులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న కీలక నిర్ణయాలు ఎంతో ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. జర్నలిస్టుల జీవితాలకు ప్రశ్నార్థకరంగా మారిందన్నారు. సేవ్ జర్నలిజం డే చేయడం ఎంతో దురదృష్టకరమన్నారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్యఅతిథులను, గౌరవాధ్యక్షులను, నంద్యాల జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఏపీయూడబ్లుజే సభ్యులు పాల్గొన్నారు.

## జంగం గోపన్నను విమర్శించే స్థాయి మీకు లేదు

కోహిర్) సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలంలో ని గోపన్న యువ సేన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గోపన్న గురించి మాట్లాడేటపుడు ఆయన గురించి పూర్తిగా తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఆయనకు కులం రాజకీయం చేయడం అవసరం లేదని అని అన్నారు ఒక వర్గానికి చెందిన వ్యక్తి తన స్వార్ధ రాజకీయం కోసం గోపన్న ను విమర్శించడం సరైనది కాదని అయన వ్యఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకుంటే ఆయన తీవ్ర పరిణామాలు ఎదురుకోవలసి వస్తుందాని హెచ్చరించారు గొప్పన్న ఒక ప్రరిశ్రమిక వేత్తక కాబట్టి ఇతర దేశాల నుండి నీమ్జ్ ప్రరిశ్రమలోనికి మెరుగైన కంపెనిలు తెపిస్తామని అలాగే నియోజకవర్గంనికి ఇరువై ఐదు శాతం ఉద్యోగలను నీమ్జ్ ప్రరిశ్రమ నుండి డిమాండ్ చేస్తామని యువతకు మేలు కలిగే విధంగా గోపన్న మాట్లాడితే దానికూడా వక్రీంచి మాట్లాడం సరైనది కాదు అని అన్నారు ఏదైనా మాట్లాడితే ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని వారు మాట్లాడేది వారి వర్గం స్వార్ధం రాజకీయం కోసమే అలాంటి వాక్యాలు చేయకుంట నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు ఇప్పటికే ప్రత్యర్థు ల గుండెలో గుబులు మొదలైంది ఓటమిభయంతో ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అన్నారు నియోజకవర్గం లో జంగం గోపన్న కు వస్తున్న ఆధారనను చూసి ఓర్వలేక కొందరు ఇష్టనుసారంగా విమర్శించడం సరైనది కాదని అన్నారు వచ్చే అసంబ్లీ ఎన్నికలో ఎన్ని ఇబ్బందులైన ఎదురుకొని గోపన్న ఎమ్మెల్యే గా గెలుపించుకొని తిరుతమని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కె రాజు, ప్రసాద్, అనిల్, అశోక్, నర్సిములు, కృష్ణ, ప్రవీణ్, నవీన్, తదితరులు పాలుగోన్నారు



## ఘనంగా ప్రారంభమైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం.

**-పుసులూరు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో అత్యద్భుతమైన గుడి నిర్మాణం.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 17:
నంద్యాల మండలము పుసులూరు గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా ప్రారంభమైందని, గురువారం ప్రారంభమైన ప్రతిష్టా కార్యక్రమాలు శనివారం అన్నదానంతో ముగుస్తాయని తెలిపారు. పుసులూరు గ్రామ ప్రజలు, శ్రేయోభిలాషుల సహాయ సహకారంతో 45 రోజుల లోపే గుడి నిర్మాణం పూర్తి చేసామని కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి ప్రసాద్ దంపతులు, స్థల దాత దండే నాగేంద్ర ప్రసాద్ దంపతులు కరుణామయ విద్యా సంస్థల డైరెక్టర్ దండే వెంకట నరేష్ దంపతులు, విగ్రహా దాతలు, మాజీ సర్పంచ్ సతీష్ దంపతులు ఊరి ప్రజలు పాల్గొని ప్రతిష్టా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# గురువుల మార్గ నిర్దేశకత్వంలో ఉన్నత స్థాయికి ఎదగాలి.

ఆంధ్ర ప్రగతి పాణ్యం ఆగస్టు 17:

ఉత్తమ అవార్డు గ్రహీత ప్రిన్సిపాల్ కృష్ణ నాయక్ ను ఘనంగా సత్కరించిన జిపిఎస్ నేతలు

విద్యతోనే సమాజం అన్ని రంగాలలో పురోగభివృద్ధి సాధ్యమవుతుందని, గిరిజన విద్యార్థులు గురువుల మార్గ నిర్దేశకత్వంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు.గురువారం పాణ్యం గిరిజన బాలుర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ జె కృష్ణ నాయక్ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారం అందుకున్న సందర్భంగా గిరిజన ప్రజా సమాఖ్య ఆధ్వర్యంలో సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ అధ్యక్షతన ప్రిన్సిపల్ కృష్ణ నాయక్ ను అభినందించారు.ఈ సందర్భంగా జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ తల్లి, తండ్రి తర్వాత గురువుదే మూడవ స్థానమని, గురువుల మార్గ నిర్దేశకత్వంలో యువత మంచివైపు నడిచి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కృష్ణా నాయక్ వివిధ జిల్లాలో పనిచేస్తూ ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారన్నారు గతంలో రేణిగుంట రెసిడెన్షియల్ పాఠశాలలో రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ గా అప్పటి గిరిజన శాఖ మంత్రి చేతుల




మీదుగా పురస్కారాన్ని అందుకొని వరుసగా 3 సార్లు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు పొందారు, కడప జిల్లాలో 1 సారి (2016) గ్రహీతగా నిలిచి యావత్ గిరిజన ప్రజానీకానికి వన్నెతెచ్చారన్నారు. రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా ఎన్సిసి యూనిట్ ను రేణిగుంట రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ఉండాలని ఉన్నత అధికారులతో చర్చించి ఎన్సిసిని స్థాపించారన్నారు, మొన్న జరిగిన ఆగస్టు 15 విజయవాడ శ్రీ ఇందిరాగాంధీ మున్సిపల్ పెరేడ్ గ్రౌండ్లో రేణిగుంట రెసిడెన్షియల్ పాఠశాల ఎన్సిసి విద్యార్థులు ముఖ్యమంత్రి గారికి వందనం పలకడం అర్శించదగ్గ విషయం అన్నారు.విద్యార్థులకు క్రమశిక్షణ మంచి విద్యను అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు అండగా నిలిచారన్నారు.

కృష్ణ నాయక్ గిరిజనుల్లో విద్యను పెంపొందించడానికి చేస్తున్న కృషి తమకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. కృష్ణా నాయక్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో విద్యారంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు రాజు నాయక్ పేర్కొన్నారు. అనంతరం పాఠశాల సిబ్బందితో కలిసి కృష్ణ నాయకును ఘనంగా పూలమాలతో షాలువ కప్పి సత్కరించి, విద్యార్థులకు మిఠాయిలు పంచుకొని జిపిఎస్ నాయకులు ఆనంద వ్యక్తపరిచారు. సమావేశంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, జిపిఎస్ సోషల్ మీడియా విక్రం నాయక్, వైస్ ప్రిన్సిపాల్ జీవ రత్నమ్మ, హేమలత, మహేశ్వరమ్మ, నాగరాణి,గౌసియ్య, బాలకృష్ణ, జే ఆర్ నాయక్, రామిరెడ్డి, చెన్నకేశవ, మరియు హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# మహానందీశ్వరుని సేవలో రైల్వే అధికారి మనిష్ అగర్వాల్ పూజలు.



ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 17:

మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లను గుంతకల్ రైల్వే అధికారి డిఆర్ఎం మనీష్ అగర్వాల్ దంపతులు గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.వీరికి ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు.పూజల అనంతరం ఆలయ ఈవో శేష వస్త్రంతో సత్కరించి,స్వామివారి జ్ఞాపికను అందజేశారు.వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అలాగే మహానంది క్షేత్రానికి తమిళనాడు నుండి భక్తులు అధికంగా వస్తుంటారని నంద్యాల నుండి చెన్నై,కి ట్రైన్ సౌకర్యం కల్పించాలని మరియు తిరుపతి,కి మరో ట్రైన్,కి అవకాశం కల్పించాలని ఆలయ అధికారులు కోరగా సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేస్తామని గుంతకల్ రైల్వే అధికారి డిఆర్ఎం మనీష్ అగర్వాల్ అన్నారు.

# సీనియర్ జర్నలిస్టు కృష్ణారావు మృతి.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 17:

తెలుగు, ఇంగ్లీషు జర్నలిజంలో అత్యున్నత స్థాయికి ఎదిగిన సీనియర్ జర్నలిస్టు సిహెచ్‌విఎం కృష్ణారావు(బాబాయ్) మృతి పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టు సిహెచ్‌విఎం కృష్ణారావు కుటుంబ సభ్యులకు సీఎం జగన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# పెండింగ్లో ఉన్న సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలి.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 17:

రేవల్యూ షనరి విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ అమరావతి లోని సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ విజయ కృష్ణన్ గారికి వినతి పత్రం అందాజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏసి, ఎస్టీ బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గత ఆరు నెలలుగా విద్యార్థులకు ఇవ్వాల్సిన మేస్ చార్జీలు,కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వకపోవడంతో. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాణ్యమైన భోజనం అందటం లేదని తెలియజేశారు. హాస్టల్ లో నడిపే వార్డెన్లు అప్పులు చేసి సంక్షేమ హాస్టల్ నడుపుతున్నారని తక్షణమే పెండింగ్లో ఉన్న మెస్,కాస్మటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు 3000 రూపాయలు ఇంటర్మీడియట్ ఆపై చదువు విద్యార్థులకు 4000 రూపాయలు మెస్ ఛార్జీలు పెంచాలని, అలాగే ఒకటి నుంచి పది




వరకు చదువుతున్న విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు అబ్బాయిలకు 500 అమ్మాయిలకు 600 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న%ఎబొ%, కామటి,వాచ్మెన్,పోస్టులను భర్తీ చేయాలని. ప్రతి సంక్షేమ హాస్టలకు ఒక డాక్టర్ కేటాయించి ప్రతి వారము మెడికల్ చెకప్ చేయించాలని డిమాండ్ చేశారు. శిథిల వ్యవస్థలో ఉన్న సంక్షేమ హాస్టల్ భవనాలకు శాశ్వత సొంత భవనాలు కేటాయించాలని. సంక్షేమ హాస్టల్లో జరిగే ఆత్మహత్యలు నివారణకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు పీజీ విద్యను దూరం చేసే 77 జీవోను రద్దు చేయాలని, సంక్షేమ హాస్టల్ పై రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేకమైన శ్రద్ధ వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేకుంటే ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్. ప్రకాశం జిల్లా అధ్యక్షుడు నాగరాజు. సత్యసాయి జిల్లా అధ్యక్షుడు చరణ్. నంద్యాల జిల్లా అధ్యక్షుడు మణికంఠ. నెల్లూరు నగర అధ్యక్షుడు బాలాజీ. ఒంగోలు నగర అధ్యక్షుడు అవినాష్. ఈ కార్యక్రమంలో వర్షిత్ రాజ్. రియాజ్. తదితరులు పాల్గొన్నారు

## ఆరుతడి పంటలకు

# సాగునీరు విడుదల.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం ఆగస్టు 17:

తెలుగు గంగప్రధాన కాలువ పరిధిలో సాగుచేసిన ఆరుతడి పంటలకు వారం రోజులపాటు సాగునీరు విడుదల చేస్తున్నట్లు గంగ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు. తెలుగు గంగ ఆధారంగా రైతులు ఇదివరకే సాగుచేసిన మొక్కజొన్న, పత్తి ,కంది, సోయాబీన్ మొదలగు ఆరుతడి పంటలకు మాత్రమే సాగునీరు విడుదల చేస్తున్నట్టు గంగ అధికారులు వెల్లడించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి నిలువలను దృష్టిలో ఉంచుకొని తొందరపడి వరి పంటలు సాగు చేసుకోవద్దని ఆయకట్టు రైతులను కోరారు. ప్రస్తుతం కాలువలో విడుదల చేసిన నీటిని ఇది వరకు వేసుకున్న ఆరుతడి పంటలకు మాత్రమే వినియోగించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈనెల చివరి వారంలో తుంగభద్ర అలాగే కృష్ణా నది ఎగువ ప్రాంతాలలో నమోదు అయ్యే వర్షపాతం అలాగే నదులలోని నీటి నిల్వలా ఆధారంగా ఖరీఫ్ ఆయకట్టుకు నీరు అందించే విషయంపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన ప్రకటన విడుదల చేయడం జరుగుతుందని ఇందుకు రైతాంగం సహకరించవలసిందిగా కోరారు. కేసీ కాల్వకు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా అలాగే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా నీటిని విడుదల చేయడం జరుగుతుందని గంగ అధికారులు తెలిపారు.



# శ్రావణమాసంలో నవనాధుల అనుగ్రహం శుభసూచకం.

- శ్రీ విశేష నాగుల కట్టలో - శ్రీ రామతీర్థం పుట్టాలమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట.
- దేవుడి ఆశీర్వాదాలు...శిల్పా కుటుంభం ఆశీస్సులు మా కుటుంభానికి శ్రీరామ రక్ష.
- వార్డు ప్రజలు మా కుటుంభాన్ని ఆదరిస్తున్నారు.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్ట్ 17:

నంద్యాల పట్టణంలో ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో వెలిసిన శ్రీ విశేష నాగుల కట్టలో శ్రీ రామతీర్థం పుట్టాలమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది.మాజీ కౌన్సిలర్ భీమన పల్లి వెంకట సుబ్బయ్య ,సతీమణి లక్ష్మి సావిత్రి,కుమారులు రియల్ ఎస్టేట్ వ్యాపారి ఈశ్వర కుమార్,6 వ వార్డ్ కౌన్సిలర్ పురందర్ కుమార్ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపి పోచా బ్రహ్మ నంద రెడ్డి,ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఇషాక్ బాషా,మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా హాజరయ్యారు.ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ మాడుగుల నాగేంద్ర శర్మ మాట్లాడుతూ నవనందులకు ప్రసిద్ధి నంద్యాలలో శ్రావణమాసం లో నవనాదుల అనుగ్రహం ప్రజలందరికీ శుభసూచకం అన్నారు.శ్రావణ మాసంలో ప్రతికుతుంభం నవనాదులను దర్శించుకుంటే అన్ని రకాలుగా శుభాలు జరుగుతాయని అన్నారు.గతంలో ఇక్కడ నవనాధులకు ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో భీమన పల్లి కుటుంభం సొంత నిధులతో అన్ని సౌకర్యాలతో నవనాదులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని అన్నారు.ఏడవ వార్షికోత్సవం సందర్భంగా శ్రమన మాసంలో రామతీర్థం శ్రీ పుట్టాలమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ట సందర్భంగా వేకువ జా అమ్మవారికి శ్రీ మహాగణపతి పూజతో ప్రారంభించి జలాభి వాసం,పంచాంబృత అభిషేకాలు,దా వాసం ,నవగ్రహ పూజలు,పూర్ణాహుతి హోమాలు శాస్త్ర యొక్తకంగా నిర్వహించారు.ఆ కుటుంభానికి దేవుడి ఆశీస్సులు ఒకవైపు,మరో వైపు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి,ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి ఆశీస్సులు వుండడంతో దేవుడి సేవ, రాజకీయంగా,ప్రజాసేవ కు అండగా నిలుస్తుంది. పేద కుటుంబంలో జన్మించిన భీమన పల్లి వెంకట సుబ్బయ్య చిన్నతనంలో ఎన్నో కష్టాలు చూశారు.సమాజంలో డబ్బు వుంటేనే విలువలు ఉంటాయన్న సత్యాన్ని గ్రహించారు.చిన్న తనంలో ఆయన తల్లిదండ్రులు నీవిన వినయం,మంచితనం,కష్టాలు ఎన్ని ఉన్నా చిరునవ్వుతో పైకి ఎదగాలి అనే విషయం ఆయన మదిలోకి తీసుకొచ్చారు.నాటి నుంచి నేటి వరకు ఎన్నో కష్టాలు రుచి చూసి అందరితో మంచిగా వుంటూ వ్యాపారాల్లో మంచి లాభాలు గడించారు.ఆయనకు వస్తున్న ఆదాయంలో కొంత పేదలకు సహాయం చేసేవారు.కలిసి వచ్చేకాలాన్ని ఎవరూ ఆపలేరని ఆయన కు లక్షి సావిత్రి భార్యగా లభించడం సేవకు తన వంతు సహాయం చేయడం కలిసి వచ్చింది.ప్రజల అభీష్టం మేరకు కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు.తండ్రికి తగ్గ తనయులు గా ప్రధమ పుత్రుడు ఈశ్వర్ కుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో స్థిరపడ్డారు.వారసుడిగా పురందర్ కుమార్ కౌన్సిలర్ గా ఎన్నిక కావడంతో తండ్రి బాటలోనే సేవచేస్తు ప్రజల మన్ననలు పొందుతున్నారు.రాజకీయంగా శిల్పా కుటుంభం అండదండలు



వుండడంతో కలిసి వచ్చింది.శ్రావణమాసంలో గొప్ప కార్యక్రమం చేపట్టి పలువురికి అన్నదానం చేయడం గొప్ప విషయం



# కేసీ కెనాల్ కు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 17:
ఖరీఫ్ సీజన్ ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు కేసీ కెనా కుల్కు నీరు విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు కేసీ కెనాల్ క్రింద సాగుచేసిన ఆరుతడి పంటలకు మీరు అందకపోవడంతో అవి వాడి పోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు శ్రీశైలం జలాశయంలో తగినంత నీరు ఉన్నప్పటికీ దాన్ని ఎత్తిపోతల పథకాల ద్వారా కాలువలకు విడుదల చేసి రైతులను ఆదుకోవాల్సినటువంటి అధికారులు స్పందించకపోవడంతో దాదాపు పదివేల ఎకరాలలో మిరప సాగుకు రైతులు తమ పొలాలను సిద్ధం చేసుకున్నారని ఆయన తెలిపారు అలాగే వేలాది రూపాయలు ఖర్చు చేసి మిరప నారను నర్సరీలలో సాగు చేసుకుంటున్నారని ఒక వారం పది రోజులలో నీరు అందకపోతే మిరప నారా ఎందుకు పనికి రాకుండా పోతుందని తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని కావున తక్షణమే నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు స్పందించి ఎత్తిపోతల పథకాల ద్వారా కెసి కాల్వ కు సాగునీరు అందించాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుద్దామని సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ నంద్యాల డివిజన్ నాయకులు అల్లా బకాష్ శంకరయ్య పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీ ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప డివిజన్ అధ్యక్షులు ఎస్ మహమ్మద్ బుధవారం స్థానిక ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు



# నంద్యాల జిల్లా ఎస్పీని అభినందించిన రెడ్ క్రాస్ చైర్మన్, వైస్ చైర్మన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 17:
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఇంటెలిజెన్స్ విభాగం, %ఋఖష ఖఅస శీతీసవతీ, ూజదీ%, మొదలగు అన్ని విభాగాలకు సంబంధించి అత్యుత్తమ సేవలు చేసినందుకు గాను ఈనెల 15న స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతి కుమార్ గార్లు జిల్లా ఎస్పీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరెన్నో అవార్డులు సేవ పథకాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం..

## -మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 17:
వైసీపీ ప్రభుత్వం వచ్చాక తప్పులు ఎత్తి చూపిన ప్రజలపై కేసులు,వారినిభయభ్రాంతులకు గురిచేయడాలు తప్పా అభివృద్ధి శూన్యం అని శ్రీశైలం నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మొదలుపెట్టిన 'ప్రాజెక్టులపై యుద్ధభేరి' కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాజెక్టులు, చెరువులు, రోడ్లు, బ్రిడ్జిలు ,పాఠశాలలు పరిశీలించగా అన్ని అధ్వాన స్థితిలో ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని ఎండగట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం మహానంది మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల ఆగిపోయిన ప్రహరీ గోడల నిర్మాణాన్ని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాడు నేడు కార్యక్రమం అని కొన్ని కోట్ల రూపాయలు నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, పాఠశాలలను అభివృద్ధి చేసింది ఏమీ లేదని విమర్శించారు. అదేవిధంగా గతంలో టిడిపి ప్రభుత్వం మహానంది మండలంలోని మోడల్ స్కూల్, కస్తూరిబా పాఠశాలకు ప్రహరీ గోడల నిర్మాణానికి 35 లక్షలు నిధులు మంజూరు చేయగా, ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ పనులను ఆపి కాంట్రాక్టర్ లను బెదిరించి కొత్త కాంట్రాక్టర్లను సృష్టించి వారికి బిల్లులు ఇవ్వక పనులను ఎక్కడికక్కడే నిలుపుదల చేసే విధంగా అధికారులు ,నాయకులు పోటీపడుతున్నారు అన్నారు. నాలుగేళ్ల వైసీపీ ప్రభుత్వంలో మహానంది మండలంలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది అన్నారు. మండలంలోని వాగుల వద్ద బ్రిడ్జిలు కూడా చాలా అధ్వానమైన పరిస్థితుల్లో ఉన్నాయి అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి, టిడిపి మహానంది మండల అధ్యక్షులు ఉల్లి మధు, మహానంది క్షేత్ర మాజీ చైర్మన్ పాణ్యం ప్రసాదరావు, చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కాకర్ల శివ, ఆర్ఎస్ గాజులపల్లె సర్పంచ్ అస్లాం భాష, క్రాంతి యాదవ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధులు కామ్రేడ్ స్వామి రెడ్డి ఆశయాలను సాధిస్తాం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 17:
స్వాతంత్ర సమరయోధులు ఉమ్మడి కర్నూలు జిల్లా పూర్వ జిల్లా కార్యదర్శి. కామ్రేడ్ యాలూరు సామి రెడ్డి గారి 42వ వర్ధంతి సందర్భంగా నంద్యాల సిపిఐ కార్యాలయం ( స్వామి రెడ్డి భవన్) నందు ఆయన చిత్రపటానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లాసహాయకార్యదర్శి. ఎస్. బాబా ఫకృద్దీన్. సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. మాట్లాడుతూ.

దేశ స్వాతంత్ర సంగ్రామ సమయంలో స్వాతంత్ర సమరయోధుల ఉపన్యాసాలకు ప్రభావితుడై పదహారేళ్ల వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశ స్వాతంత్రం కోసం భూస్వామ్య పెత్తందారీ వ్యతిరేకంగా రైతాంగ వ్యవసాయ కార్మికులకు కార్మికుల బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడిన మహోన్నత నాయకుడుకామ్రేడ్ స్వామి రెడ్డి గారిని కొనియాడారు.

ఉమ్మడి కర్నూలు జిల్లాలోక్విట్ ఇండియా. ఉప్పు సత్యాగ్రహం. లాంటి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న స్వామి రెడ్డి గారు 1952లో పదహారు నెలల జైలు శిక్ష అనుభవించిన సందర్భంలో కూడా ఏమాత్రం వెనుకాడకుండా నందికొట్కూరు ప్రాంతంలో మద్యపానం కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించి సారా బట్టీలను. కల్లు దుకాణం లను మూ యించి న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరఫున 1952లో నందికొట్కూరు నియోజకవర్గం నుండి సీపీఐ అభ్యర్థి గా చంద్రపుల్లారెడ్డి గారు పోటీ చేస్తే ఆయన విజయానికి వ స్వామి రెడ్డి గారు విశేషంగా కృషి చేశారు. 1957 నుండి 60 వరకుకర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పనిచేశారు. 19 71 లో 5 వ లోక్ సభకు జరిగిన ఎన్నికల్లో నంద్యాల పార్లమెంటు స్థానానికి పోటీ చేసి న స్వా మిరెడ్డి గారు స్వల్ప తేడాతో ఓడిపోయారు. సిపిఐ ఉమ్మడి కర్నూలు జిల్లాకార్యదర్శిగా చాలా క్లిష్టమైన సమయంలోబాధ్యత నిర్వహిస్తూనందికొట్కూరు. నంద్యాల.డోన్. పత్తికొండ. ఆదోని. లాంటి ప్రాంతాల్లో భూస్వాములకు వ్యతిరేకంగాపోరాడుతూ పట్టణ.గ్రామీణ ప్రజలకు అండగా ఎర్రజెండా ఉండాలని పిలుపునిస్తూ 1969 నుండి 1979 వరకు జిల్లా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ పటిష్టత కోసం కృషిచేసిన నాయకుడని అలాంటి నాయకుని స్ఫూర్తితో నేటి తరం నాయకులు సోషలిస్టు సమాజ నిర్మాణమే ధ్యేయంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

# ఈ నెల 18 వ తేదీ కలెక్టర్ ఛాంబర్ లో " ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే.

## -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్




ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 17:
ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 1233 లోని ఆదేశాల మేరకు నెలలో ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే లో భాగంగా ఈ నెల 18 వ తేదీ కలెక్టర్ ఛాంబర్ లో ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు, దరఖాస్తులతో ఈనెల 18వ తేదీ ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం 1-30 వరకు తన ఛాంబర్ లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఉద్యోగి తన దరఖాస్తులో సిఎఫ్ఎంఎస్ ఐడి తప్పనిసరిగా వేయాలని కలెక్టర్ సూచించారు.
ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహిస్తోందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రూప్ -1 ఉద్యోగాల భర్తీలో ఏపీపీఎస్సీ రికార్డ్.




ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 17:
కేవలం 11 నెలల వ్యవధిలో గ్రూప్-1 ఎంపిక ప్రక్రియ పూర్తి
ఏపీపీఎస్సీ చరిత్రలో రికార్డు టైంలో కేవలం 11 నెలల వ్యవధిలో పూర్తి పారదర్శకంగా గ్రూప్-1 ఉద్యోగాల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసిందని ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతం సవాంగ్ వెల్లడించారు. మొదటిసారిగా సీసీటీవీ లైవ్ స్ట్రీమింగ్ తో పరీక్షలు నిర్వహించామన్నారు. కేవలం 19 రోజుల్లోనే ప్రిలిమ్స్ ఫలితాలను, 34 రోజుల్లోనే మెయిన్స్ పరీక్షా ఫలితాలు విడుదల చేశామన్నారు. 1:2 నిష్పత్తిలో ఇంటర్వ్యూలకు అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల్లో చాలావరకు ఐఐటీ, ఐఐఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల నుంచి వచ్చినవారే ఉన్నారన్నారు. తప్పుడు సర్టిఫికెట్లతో మోసం చేయడానికి ప్రయత్నించిన ఒక అభ్యర్థిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే ఆ అభ్యర్థిపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.
సిలబస్లో కీలక మార్పులతో.. త్వరలో గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్
సిలబస్లో కీలక మార్పులతో త్వరలో గ్రూప్-1, గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 2019 నుంచి ఇప్పటివరకు ఏపీపీఎస్సీ ద్వారా 64 నోటిఫికేషన్లు విడుదల చేశామన్నారు. 17 ఏళ్ల తర్వాత యూనివర్శిటీల్లో అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకం చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయమని, ఇందుకు సంబంధించి ఏపీపీఎస్సీ ద్వారా రిక్రూట్ మెంట్ ప్రాసెస్ చేయడం జరుగుతుందన్నారు.